





ప్రజా కళల ప్రతినిధిగా, సాంస్కృతికోద్యమాలతో మమేకమై గత 30 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రజాసాహితి ప్రత్యేక సంచిక అందింది. ఈ సంచిక మాక్సిమ్ గోర్కీ సృష్టించిన 'అమ్మ' నవలకి వందేళ్ళు పూర్తైన సందర్భంగా వెలువడింది. ఒక నవల ప్రపంచ సాహిత్యంలో వందేళ్ళు నిలిచి, ఇంకా పాఠకుల్ని ప్రభావితం చేయడమనేది చాలా విశేషం. అలాంటి నవలని మరొకసారి తరచి చూడడమనే బృహత్కార్యాన్ని ఈ ప్రజాసాహితి సంచిక సమర్ధవంతంగా నిర్వహించింది. ఈ సంచికలో అమ్మ నవల గురించి అనేక వ్యాసాలు, విశ్లేషణలూ, ఉన్నాయి. 'అమ్మ' నవలలోని పాత్రల పరిచయం, అమ్మ నవలలోని విశేషాంశాలూ, గోర్కీ గురించిన సమాచారం, అమ్మ నవల తెలుగు అనువాదానికి క్రొవ్విడి లింగరాజు గారు రాసిన ముందు మాటా, అమ్మ నవల గురించీ, గోర్కీ గురించీ కవితలూ..ఇలా అన్ని ప్రక్రియలూ అమ్మ నవలని మరింత లోతుగా అర్థం చేసుకోవడానికి ఉపయోగపడతాయి. ఇలా ఒక అంతర్జాతీయ నవల గురించి ఇంత సమగ్రమైన సంచిక రావడం ఇదే మొదటి సారేమో.. సంపాదకీయంలో రాసినట్లుగా " ప్రపంచంలో ఉండే శ్రమజీవులంతా ఒక్కటే అన్న మానసిక సన్నిహితత్వం, అపరిమితమైన ఆనందాన్ని, ఆశనూ కలిగించే ఈ భావ సమైక్యతా జీవశక్తిని 'అమ్మ' నవల నేటికీ మనకు అందిస్తోంది. ఈ స్ఫూర్తిని నూతన తరాలకి అందిద్దాం.."

ఇంకా ఈ సంచికలో ఇటీవలే దివంగతులైన వల్లంపాటి వెంకట సుబ్బయ్య గారి గురించిన వ్యాసాలూ, ఒకటి రెండు కథలూ కూడా ఉన్నాయి. సాహితీ ప్రియులూ, అమ్మ నవల గురించి లోతుగా తెలుసుకోగోరిన వాళ్ళూ తప్పక చదివి దాచుకోవాల్సిన సంచిక ఈ ప్రత్యేక ప్రజాసాహితి.

గౌరవ సంపాదకుడు
*నిర్మలానంద్*
సంపాదకుడు
*పి.ఎస్.నాగరాజు*
సంచారవాణి: 94419 13829




Gollapudi Maruthi Rao
8, Saradambal Street
Gokulam Colony
T.Nagar
CHENNAI – 600 017

**గత** అర్ధశతాబ్దం పైగా తెలుగు సాహిత్య రంగంలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న బహుముఖ ప్రజ్ఞాశాలి, శ్రీ గొల్లపూడి మారుతీ రావు గారు. నాటకాలు, నాటికలూ, నవలలూ,కథలూ, వ్యాసాలూ, సినిమా సంభాషణలూ, సినిమా స్క్రీన్ ప్లేలు, కవితలూ ..ఇలా అన్ని ప్రక్రియల్లోనూ తన ప్రత్యేకతని నిలుపుకున్నారు మారుతీరావుగారు. వీరు వివిధ పత్రికల్లో రాసిన/ రాస్తున్న కాలమ్స్‌కి విశేషమైన పాఠకాదరణ ఉంది. రెండు దశాబ్దాల పాటు ఆంధ్ర జ్యోతిలో జీవనకాలమ్ నిర్వహించారు. ఇన్నేళ్ళ సాహితీ, సినిమా ప్రస్థానంలో ఆయనకి పరిచయమైన వ్యక్తులూ, చేరువైన సన్నిహితులూ ఎంతో మంది ఉన్నారు. వారు ఈ లోకాన్ని విడిచి వెళ్ళినప్పుడు వారిని గుర్తుచేసుకుంటూ వివిధ పత్రికల్లో వివిధ సందర్భాల్లో రాసిన వ్యాస సంపుటే ‘ఎలిజీలు‘. ఇందులో మదర్ థెరిసా నుంచీ పొట్టి ప్రసాద్ వరకూ అన్ని రంగాల వాళ్ళగురించీ ఆత్మీయమైన జ్ఞాపకాలు ఉన్నాయి. ప్రతి వ్యాసంలోనూ మనసుని కదిలించే వాక్యాలూ, ఆలోచింపచేసే భావాలూ అనేకం ఉన్నాయి. ఆయన షష్టిపూర్తి సందర్భంగా 1998 లో మొదటిసారి ప్రచురించబడిన ఈ పుస్తకం రెండో ముద్రణ మొన్న మే నెలలో వెలువడింది. ఇవి కేవలం వారి అనుభవాలు, జ్ఞాపకాలు మాత్రమే కాదు ఆయా వ్యక్తుల గురించిన చారిత్రక సత్యాలు కూడా.

ఈ శీర్షికలో తమ పుస్తక పరిచయాలు ప్రచురింపబడాలనుకునే వారు , తమ పుస్తకాలు ఒక్కొక్క కాపీని క్రింది ఎడ్రసుకి మెయిల్ చెయ్య వలసిందిగా ‘కౌముది‘ విజ్ఞప్తి చేస్తోంది.

Editor

KOUMUDI(Web Monthly)

4251 Escudo Ct

Dublin, CA 94568,USA